# నవతరం

తెలంగాణ రౌండప్

ఆదివారం, డిసెంబరు 25, 2022  పేజీలు :6




## ఫోర్జరీ సంతకాలతో అమాయకులకు అన్యాయం

కేసులు కోర్ట్ ఆర్డర్లతో బెదిరింపులు

ఎకరం భూమికోసం ఎన్నెన్నో మాయలు

దొంగ డాక్యుమెంట్లు

సృష్టించి సొంతం చేసుకోవాలని ప్రయత్నం

మొబైల్ కోర్టును కూడా పక్కదారి

6లో



4లో

## ఆధునిక అంగులతో బస్సులు ప్రారంభం

::: మంత్రి పువ్వాడ

## మంచినీటి కష్టాలు తీరినయ్

బీఆర్ఎస్ హయాంలో ఇంటింటికీ సురక్షితమైన త్రాగునీరు

మంచినీటి సరఫరా ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్

2లో











## నియోజకవర్గ అధ్యక్షుడిగా వీరేశ్ ముదిరాజ్

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నవతరం): తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సేవ సమితి అధ్యక్షుడు సురేష్ బాబు ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాము ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతనంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి అధ్యక్షునిగా పంబాల వీరేష్ ముదిరాజ్ ను ఎన్నిక చేశారు. అధ్యక్షుడు వీరేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ, తన పైన నమ్మకం తో ముదిరాజ్ సేవ సమితి కి అధ్యక్షులుగా నియమించిన ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ బాబు ముదిరాజ్ కి, అలాగే రాము ముదిరాజ్ కి జిల్లా ముదిరాజ్ మిత్రులందరికీ పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. ముదిరాజుల ఉపాధి, ప్రభుత్వ పతకాలు అందరికి చేరేలా చూస్తామని మీడియా ముందు తెలిపారు. అలాగే కొంతమంది వారి వారి స్వార్థ రాజకీయాల కొరకు కొన్ని సంఘాలుగా ఏర్పాటు చేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి నుంచి వారి ఆటలు సాగవు అని హెచ్చరిస్తున్నట్టు వీరేశ్ ముదిరాజ్ తెలిపారు.







# మంచినీటి కష్టాలు తీరినయ్

**బీఆర్ఎస్ హయాంలో ఇంటింటికీ సురక్షితమైన త్రాగునీరు**

**మంచినీటి సరఫరా ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నవతరం): గాజులరామారం డివిజన్ పరిధిలోని వోక్షిత్ హిల్ వ్యూ కాలనీలో సుమారు రూ.35.00 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి సరఫరాను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ కాలనీ, బస్తీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వాల హయాంలో బిందెలతో కుస్తీలు, మంచినీటి కష్టాలు, ధర్నాలు ఉండేవని కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతీ ఇంటికి మెరుగైన మంచినీటి సరఫరా అందుతుందని అన్నారు. కొత్తగా ఏర్పాటైన కాలనీల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రత్యేక దృష్టి వహించి పని చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధినాయకత్వంలో.. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదన్నారు. ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కాలనీలో మిగిలి ఉన్న పనులన్నీ పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ రోహిణి, సీనియర్ నాయకులు రషీద్ బైగ్, కస్తూరి బాల్ రాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, ఆబిద్, మసూద్, ఇబ్రహీం, కాలనీ సలహాదారుడు సోమిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, లక్ష్మీ, కవిత, మూసాఖాన్, చందు ముదిరాజ్, చెట్ల వెంకటేష్, ఇమ్రాన్ బైగ్, మహేష్ మరియు కాలనీ ప్రెసిడెంట్ జగదీష్, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్, జనరల్ సెక్రెటరీ రామానాయుడు, జాయింట్ సెక్రటరీ సురేంద్ర, ఆనంద్ కుమార్, నాగరాజు, శ్రీధర్, మోహన్ రావు, ప్రసాద్ రెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు సదనంద్ జన్మదిన వేడుకలు

కొత్తగూడెం, డిసెంబర్ 24,(నవతరం): స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ చిన్న పత్రికల ఆధ్వర్యంలో జర్నలిస్ట్ పెనుగొండ సదానందం పుట్టినరోజు వేడుకలు శనివారం బాబు క్యాంపు మున్నాభాయ్ సెల్ పాయింట్ లో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్న పత్రికల అధ్యక్ష కార్యదర్శులు చెంగపొంగ సైదులు, అఫ్జల్ పఠాన్, సీనియర్ జర్నలిస్టు సీమకుర్తి రామకృష్ణ, మొగిలి, మున్నాభాయ్, దాసరి సాంబ, పేపర్ బాయ్ రవీందర్, అశోక్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణా యువకుడిని వరించిన అదృష్టం

**ఉపాధికోసం దుబాయ్ వెళ్ళిన జగిత్యాల యువకుడు.. ఎమిరేట్స్ డ్రా లో 30 కోట్లు గెలుపు**

జగిత్యాల, డిసెంబర్ 24(నవతరం): ఉన్న ఊరిలో ఉపాధి లేక దుబాయ్ వెళ్ళిన ఆ యువకుడిని అదృష్టం వరించింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రాత్రికి రాత్రి 30 కోట్లకు యజమానిని చేసింది. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ కు చెందిన ఓగుల దేవరాజం– ప్రమీల ల కుమారుడు అజయ్ బతుకుదెరువు కోసం ఇటీవల దుబాయ్ కి వలస వెళ్ళాడు. అక్కడ డ్రైవర్ గా విధుల్లో చేరాడు. దుబాయ్ లో అక్కడి 15 దిరహాన్స్ డబ్బులను ఎమిరేట్స్ డ్రాలో పెట్టుబడి పెట్టి నంబర్ తీసుకున్నాడు. డ్రాలో అదృష్టం తననే వరించిందన్న విషయం తెలుసుకున్న అజయ్ స్వగ్రామంలో కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. అజయ్ కి 30 కోట్లు డ్రా గెలుచుకోవడం పట్ల అతని బంధువులు, మిత్రులు, గ్రామస్థులు సంతోషం వెలిబుచ్చారు.






## సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న కౌన్సిలర్ మౌనిక విష్ణువర్ధన్ రెడ్డి

బౌరంపేట, డిసెంబర్ 24(నవతరం): ఇంగ్లీష్ స్కాలర్ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్న బౌరంపేట కౌన్సిలర్ మౌనికా విష్ణువర్ధన్ రెడ్డి, ఈ సందర్భముగా చిన్నారులు ప్రదర్శించిన విజ్ఞాన శాస్త్ర నమూనాలు ఆసక్తి గొలిపేలా ఉన్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ శ్రీశైలము , ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లితండ్రులు మరియు వివిధ పాఠశాల కరెస్పాండంట్ లు పాల్గొన్నారు.



## పోడు భూముల సమస్యలు పరిష్కరించండి

చర్ల, డిసెంబర్ 24, నవతరం: భద్రాచలంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి హాజరు అయిన ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకి కుర్నపల్లి రైతుల సమస్యలు వివరించడం జరిగింది. 2005కు ముందు నుండి సాగులో ఉన్న, సర్వే చేసిన భూములను కూడా ఫారెస్టు అధికారులు రిజెక్ట్ చేస్తున్నారని, కావాలని ఇవి 2005కు ముందు పోడు భూములు కావని అధికారులు మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారని రేగా కాంతారావుకి తెలియజేసారు. వెంటనే స్పందించిన రేగా అధికారులతో మాట్లాడటం జరిగింది. అధికారులు వచ్చి మీ సమస్యను పరిష్కరింస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొటేరు శ్రీనివాసరెడ్డి, గొమ్ముగూడెం సర్పంచి పొడియం మురళి, తుర్రం రవి కుమార్, సీనియర్ నాయకులు బండిరేవు వాసురాజు, గొర్ల రాజబాబు, దొడ్డి తాతారావు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సీతక్క

ములకలపల్లి, డిసెంబర్24(నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం సీతాయిగూడెం గ్రామంలో తన మేన కోడలు ఇంట్లో శనివారం జరిగిన క్రిస్మస్ సంబరాల్లో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే తాటి పాల్గొన్నారు. సీతక్క అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. . తాను కేవలం తన మేన కోడలు ఇంట్లో జరిగే క్రిస్మస్ సంబరాలకోసం మాత్రమే వచ్చినట్లు సీతక్క తెలిపారు. కాంగ్రెస్ నాయకులు తాండ్ర బుచ్చిబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి సుమిత్, కుంజా వినోద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు.కుంజా వెంకట్. మడకం శ్రీను.అభిమానులు గుంపులు రవితేజ, షా బాబా, శ్రీను, బాలాజీ, వంశీ, రాకేష్, వేణు పాల్గొన్నారు.



## పాదచారులు ఎదుర్కొంటున్న సమస్యను వెంటనే పరిష్కరించాలి

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24(నవతరం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, షాపూర్ నగర్ లోని వర్తక మార్కెట్ నుండి బస్ స్టాండ్ కు వచ్చే పాదచారులు ఏదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే కెపి వివేకానంద దృష్టి కి స్థానిక డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తీసుకురాగా , తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే షాపూర్ నగర్ కు చేరుకొని మార్కెట్ సభ్యుల తో మాట్లాడి సమస్య తెలుసుకొని, స్థానిక ట్రాఫిక్ సిఐ చంద్ర శేఖర్ ని, మరియు జిహెచ్ఎంసి ఎస్ ఈ చిన్న రెడీకి ఫోన్ లో సమస్య ను వివరించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# విద్యాశాఖమంత్రి రాజీనామా చేయాలి

## రాష్ట్రంలో దారుణంగా విద్యావ్యవస్థ.. రాష్ట్రంలో విద్యాశాఖ అంటూ ఉందా?

## బిజెపి భద్రాద్రి నియోజకవర్గ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్



చర్ల, డిసెంబర్ 24, నవతరం: తెలంగాణ రాష్ట్రంలో యునివర్సిటీ స్థాయి నుండి పాటశాల స్థాయి వరకు, రాజధాని నుండి గ్రామ స్థాయి పాటశాలలో చదువుకునే విద్యార్థులు అనేక సమస్యలతో సతమవుతుంటే విద్యా శాఖ ఉందా లేదా అన్నట్లు, సంభందం లేనట్లు, వ్యవహరించడం సిగ్గుచేటని బిజెపి భద్రాద్రి నియోజకవర్గ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ చర్ల మండల అధ్యక్షుడు నక్కా కన్నారావు అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పలు సమస్యలతో, అలాగే విద్యాశాఖ మంత్రి సొంత జిల్లాలో ఇబ్రహీంపట్నం కేజీబీవీ పాఠశాలలో టాయిలెట్ల సమస్యల అని, పురుగుల భోజనాలు, త్రాగే నీటిలో పురుగులు అని, అదేవిధంగా తెలంగాణ యునివర్సిటీలో ఒక్కో గదిలో 10నుండి15 మంది బాలికలను ఉంచడంతో వసతి సమస్య అని ఇలా అనేక సమస్యలతో రోడ్డెక్కడం. ఇప్పుడు తాజాగా హనుమకొండ జిల్లాలో కమలాపూర్ మండలంలో మహాత్మాజ్యోతిరావు పూలే సంక్షేమ పాఠశాలలో ఒక విద్యార్థి పాఠశాల బాత్రూమ్ లో మగ బిడ్డకు జన్మనివ్వడం, అది ఆలస్యంగా వెలుగులోకి రావడం విద్యాశాఖ పని తీరుకి అద్దం పడుతుందని అన్నారు. ఈ సంఘటనపై విచారణ చేపట్టి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండు చేసారు. ఇటువంటి సంఘటనలు విద్యావ్యవస్థను అభాసుపాలు చేస్తున్నాయని. మరో వైపు ఉపాధ్యాయుల కొరత, విద్యా వాలంటీర్లు లేక పోవడం, అనేక ఉపాధ్యాయ ఖాళీలు ఉండటంతో ఉపాధ్యాయుల కోసం విద్యార్థుల ధర్నాలు చేయడం, అలాగే పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నా కనీసం వాళ్లకి పరీక్ష విధానం తెలియక పోవడం, అయో మయంలో పదవ తరగతి విద్యార్థులు, సమస్యలు పట్టించుకోకుండా విద్యాశాఖకే సమస్యగా మారిన మంత్రి రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బాజాపా నాయకులు పుగాకు పూర్ణ చందు, ఆలెం సమ్మయ్య, సాధం లోఖనాధం, పగడాల శ్రీధర్, సంతపురి సురేశ్, మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న, హుస్సేనుద్దీన్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల విజ్ఞాన విహార యాత్ర

పెద్దవంగర, డిసెంబర్ 24(నవతరం): మండలంలోని పెద్దవంగర జడ్పీ ఉన్నత పాఠశాల, రామచంద్రు తండా ప్రాథమిక పాంశాల విద్యార్థులను ఉపాధ్యాయులు శనివారం విజ్ఞాన విహార యాత్రకు తీసుకెళ్లారు. యాత్రలో భాగంగా అన్నవరం, ద్రాక్షారామం, కాకినాడ, యానం, సింహాచలం, వైజాగ్, బుర్ర గుహలు, అరకు, రామప్ప, లక్నవరం, వేయి స్తంభాల గుడి వంటి ప్రాంతాలను విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పలు ప్రాంతాలకు గల విశిష్టతలను విద్యార్థులకు తెలియజేశారు. యాత్రకు తరలి వెళ్లిన వారిలో ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, చిక్కాల సతీష్, ఉపాధ్యాయులు గుర్రం శేఖర్, విజయ్ కుమార్, సదయ్య, వెంకన్న ఉన్నారు.



## మండలంలో రోడ్డు పనులు వేగవంతం

### ఎంపీటీసీ బానోత్ రవీందర్ నాయక్

పెద్దవంగర, డిసెంబర్ 24(నవతరం): మండలంలో రోడ్డు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని బొమ్మకల్ ఎంపీటీసీ రవీందర్ నాయక్ అన్నారు. శనివారం రెడ్డికుంట తండా ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది అన్నారు. మంత్రి ఎర్రబెల్లి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల్లో బీటీ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. బొమ్మకల్, రామచంద్రు తండా, రెడ్డికుంట తండా, పోచారం గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెడ్డికుంట తండా సర్పంచ్ జగ్గా నాయక్, నాయకులు సీతారాం నాయక్, సోమన్న నాయక్, జామల నాయక్, హేమాని నాయక్, సోమాని, వెంకట్ రామ్ నాయక్ పాల్గొన్నారు.

## పక్క రాష్ట్రాలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నాయి: మంత్రి జగదీష్



హైదరాబాద్, డిసెంబర్ 24(నవతరం): పక్క రాష్ట్రాలు కూడా కేసీఆర్ లాంటి పాలన కావాలని కోరుకుంటున్నారని మంత్రి జగదీష్ రెడ్డి చెప్పారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలిపారు. భారతదేశంలో వ్యవసాయ రంగం మొత్తాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలని మోడీ చేస్తున్న ప్రయత్నాన్ని దేశ రైతాంగం గమనించిందని చెప్పారు. దేశంలో రైతాంగానికి క్షమాపణ చెప్పి రికార్డ్ సృష్టించిన మొట్ట మొదటి ప్రధాని మోదీనేనని మంత్రి వ్యాఖ్యానించారు.

## ప్రతి గడపకు కేసీఆర్ పథకాలు

### మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య



పెద్దవంగర, డిసెంబర్ 24(నవతరం): ప్రతి గడపకు కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్ అన్నారు. శనివారం కాన్వాయిగూడెంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నాడని అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మెజార్టీయే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ పార్టీ నూతన ఇన్చార్జిలను నియమించారు. గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, బానోత్ వెంకన్న, బొమ్మెరబోయిన రాజు, మద్దెల ఆంజనేయులు, కాసాని హరీష్, కాసాని కుమార్, బానోత్ సోమన్న, ఈరెంటి శ్రీనివాస్, ముకుందా రెడ్డి, అశోక్ రెడ్డి, ముత్యం ఆంజనేయులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ట్రాఫిక్ ఆంక్షలు: జిల్లా కలెక్టర్ అనదీప్



భద్రాచలం, డిసెంబర్ 24(నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఈ నెల 28వ తేదీ న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భద్రాచలం పర్యటన సందర్భ ంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించామని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ అనదీప్ తెలిపారు. శనివారం బిఎల్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను, ఐటీసీ విశ్రాంతిభవనం, దేవస్థానం, వీరభద్ర ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రద్దీ నియంత్రణ చర్యల్లో భాగంగా 28వ తేదీన సారపాక, భద్రాచలంలో 144 సెక్షన్ విధించినట్లు ఆయన సూచించారు. సారపాక, భద్రాచలంలో విద్యాలయాలకు సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు యధావిధిగా కొనసాగుతాయని ఆయన తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని చెప్పారు. తదుపరి 50 కోట్ల రూపాయలతో ప్రసాదు పథకం ద్వారా చేపట్టే పనులకు దేవాలయంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించనున్నారని తెలిపారు. అక్కడి నుండి నేరుగా వీరభద్ర ఫంక్షన్ హాల్ కి చేరుకొని ఆదివాసి గిరిజన మహిళలతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి సెక్టార్లుగా విభజించిజిల్లా అధికారులకు విధులు కేటాయించామని, ఈనెల 26వ తేదీ వరకు కేటాయించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పర్యటన దిగ్విజయం చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ మధుసూదన్ రాజ్, డిపిఓ రమాకాంత్, ఆర్ అండ్ బి ఈ భీమ్లా, పీఆర్ ఈ ఈ సుధాకర్, దేవస్థానం ఈ ఓ శివాజి, ఆర్డీవోలు స్వర్ణలత, రత్న కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతికి ఆదివాసీలు ఘన స్వాగతం పలకాలి



హైదరాబాద్, డిసెంబర్ 24(నవతరం): మన భారత దేశ రాష్ట్రపతి ఆదివాసీ ముద్దుబిడ్డ ద్రౌపది ముర్మ్ కి ఘనస్వాగతం పలకాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆదివాసీలకు పిలుపుని స్తున్నారు. మన భారత దేశ ప్రధమ పౌరురాలు వస్తుంటే అధికారులు హడవుడి చేస్తున్నారు. కానీ స్థానిక ఏజెన్సీ ప్రాంత వాసులకు ఒక వేదిక ఏర్పాటు చేయడం పై ప్రకటన చేయడం లేదని మండిపడ్డారు. మన భద్రాచలానికి రాష్ట్ర పతి రావడం మన ప్రాంతానికి గర్వకారనం ఐన ప్పటికి అధికారులు భద్రాచలం ఆదివాసీ ప్రజలకు ప్రముఖులకు ఒక వేదిక ఏర్పాటు చేయడం లేదని రాష్ట్రపతి స్వాగత కార్యక్రమంలో స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు.

# ఆధునిక అంగులతో బస్సులు ప్రారంభం: మంత్రి పువ్వాడ



హైదరాబాద్, డిసెంబర్ 24(నవతరం): టీఎస్ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం అత్యాధునిక కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ. 392 కోట్ల వ్యయంతో ఆధునాతమైన 1, 016 కొత్త బస్సులను కొనుగోలు చేయాలని సంస్థ నిర్ణయించింది. మొదటి విడతలో భాగంగా 630 సూపర్ లగ్జరీ, 130 డీలక్స్, 16 స్లీపర్ బస్సులను టెండర్ల ద్వారా కొనుగోలుకు ఆర్టీసీ యాజమాన్యం ఆర్డర్ ఇచ్చింది. ఈ బస్సులను మార్చి 2023 నాటికి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఆర్టీసీ యాజమాన్యం తెలిపింది. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 50 కొత్త సూపర్ లగ్జరీ బస్సులను ఇవాళ మధ్యాహ్నం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, రవాణా, రహదారి, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, ఎండీ వీసీ సజ్జనార్, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ తోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ. త్వరలోనే డబుల్ డెక్కర్ బస్సులు రాబోతున్నాయని తెలిపారు. ప్రజలు సొంత వాహనాలను తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. కరోనా కారణంగా ఆర్టీసీ దాదాపు రూ. 2వేల కోట్లు నష్టపోయిందన్నారు. తొలివిడత కొనుగోలు చేస్తున్న 760కి పైగా బస్సుల్లో ఇవాళ 50 ప్రారంభించామని, వచ్చే మార్చి లోపల అన్ని బస్సులు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు పటిష్ఠ బందోబస్త్

**వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్త లు పాటించాలని సూచన**

**500 మంది భద్రత సిబ్బంది తో భారీ బందోబస్త్**

**క్రిస్మస్ జాతర లో భక్తులు సామాజిక దూరం, మాస్కులు ధరించాలని**

**మెదక్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిణి ప్రియదర్శిని సూచన**






మెదక్, డిసెంబర్ 24(నవతరం ప్రతినిధి): క్రిస్మస్ వేడుకలకు పటిష్టమైన భద్రత బందోబస్త్ ఏర్పాటు క్రిస్మస్ వేడుకలకు చర్చి సందర్శించే భక్తులు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలి క్రిస్మస్ జాతర పై కమాండ్ కంట్రోల్ సి.సి. కెమెరాల మరియు డ్రోన్ కెమెరా ద్వారా నిఘా సమాచారం కోసం ప్రత్యేక పోలిస్ కంట్రోల్ రూమ్ జిల్లా ఎస్.పి. శ్రీమతి పి.రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్. మెదక్ పట్టణంలో గల ప్రపంచ ప్రసిద్ది సి.ఎస్.ఐ. చర్చ్ లో క్రిస్మస్ వేడుకల సందర్భంగా భారీ బందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్.పి పి.రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్. అన్నారు. శనివారం నాడు జిల్లా ఎస్.పి. శ్రీమతి పి.రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్. పర్యవేక్షణలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్.పి మాట్లాడుతూ. ఆసియాలోనే అతి పెద్ద చర్చి మెదక్ లో ఉందని, చర్చిని చూసేందుకు, ఇక్కడ ప్రార్థనలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సందర్శించడం జరుగుతుందని, కావున ఈ జాతరలో భక్తులకు ఆటంకం కలుగకుండా, వాహనాల పార్కింగ్ గురించి, ట్రాఫిక్ నియంత్రణ గురించి పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 4 సెక్టార్ లను ఏర్పాటు చేసి జిల్లా ఎస్.పి.పర్యవేక్షణలో అదనపు ఎస్.పి, ముగ్గురు డి.ఎస్.పి.లు, 13 మంది సి.ఐ./ఆర్.ఐ.లు, 49 మంది ఎస్.ఐ./ఆర్.ఎస్.ఐ.లు, ఎ.ఎస్.ఐ./ హెడ్ కానిస్టేబుల్ లు 117 మంది, కానిస్టేబుల్ లు 185 మంది, మహిళా సిబ్బంది 54 మంది, హోం గార్డులు 74 మంది, మరియు 8 అక్సెస్ కంట్రోల్ టీంలు, 4 డే బైనాకులర్ టీంలు, 2 రోప్ పార్టీలు, స్పెషల్ పార్టీలు, క్రైమ్ టీమ్,షీ టీమ్స్, ఎ.ఆర్. సిబ్బంది, కలిపి మొత్తం దాదాపు 500 మందితో పటిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతర బందోబస్త్ ను కమాండ్ కంట్రోల్ సి.సి. కెమెరాల మరియు డ్రోన్ కెమెరా ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. అలాగే జాతరకు వచ్చే భక్తులు తమ యొక్క వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాల్లోనే తమ వాహనాలను నిలుపుకోవాలని తెలిపినారు. అదేవిధంగా తమ వెంట తీసుకోని వచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులను నమ్మి తమ యొక్క వస్తువులను ఇవ్వరాదని అన్నారు. జాతరలో ఎవరైనా చిన్న పిల్లలు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలిస్ కంట్రోల్ రూమ్ లో వారి వివరాలు తెలిపాలని, అనుమానితంగా వుండే వస్తువులు, వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే వెంటనే పోలిస్ కంట్రోల్ రూమ్ లో తెలపాలని అన్నారు. జాతరలో భద్రతలో భాగంగా బి.డి.టీం, డాగ్ స్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగినదని, భద్రతలో విషయంలో ఎలాంటి రాజీపడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, అలాగే భద్రత విషయంలో ప్రజలు పోలిసు వారికి సహకరించాలని కోరారు. క్రిస్మస్ వేడుకలకు చర్చి సందర్శించే భక్తులు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని, సామాజిక దూరం పాటించాలని, ఈ సందర్భాగా జిల్లా ప్రజలకు ఎస్.పి. క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. అదేవిధంగా సిబ్బంది కూడా సామాజిక దూరం పాటిస్తూ ప్రతి ఒక్కరూ మాస్కులను తప్పనిసరిగా దరించాలని సూచించారు. ఈ సంధర్భంగా బందోబస్త్ కు వచ్చిన సిబ్బందికి డ్యూటి లు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు యెస్.పి శ్రీ.డా.బి.బాలస్వామి ఐ.పి.యెస్, మెదక్ డి.ఎస్.పి. శ్రీ సైదులు,తూప్రాన్ డి.యెస్.పి శ్రీ.యాదగిరి రెడ్డి, మరియు ఏ.ఆర్. డి.ఎస్.పి. శ్రీనివాస్, మరియు మెదక్ మరియు తూప్రాన్ సబ్ డివిజన్ల సి.ఐ., ఎస్.లు, మెదక్ జిల్లా ఏ.ఆర్. సిబ్బంది మరియు నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల సిబ్బంది ఉన్నారు.



## కూర్మావతారంలో భద్రాద్రి రాముడు

భద్రాచలం, డిసెంబర్ 24(నవతరం): భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం సన్నిధిలో ప్రారంభమైన శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు శనివారం భద్రాద్రి రాముడు కూర్మ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత భద్రాద్రి రామునికి కూర్మావతారం గావించి పల్లకిపై ఊరేగింపు నిర్వహించారు. సన్నాయి మేళాలు, కోలాట నృత్య ప్రదర్శన నడుమ సాగిన ఊరేగింపు అనంతరం స్వామివారిని మిధిలా ప్రాంగణం వద్దకు తీసుకువచ్చి అక్కడ ఆసీనులను గావించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూర్మ అఐవతారంలో ఉన్న స్వామి వారిని భక్తులు దర్శించుకుని పునీతులయ్యారు.



## మైనారిటీ వర్గాల అభ్యునీతి కోరే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్

**అదనంగా 70 కోట్లు కేటాయించినందుకు**

**కృతజ్ఞతలు తెలిపిన ఇమిత్యాజ్ ఇషాక్**

**చైర్మన్ ఇషాక్ ని సన్మానించిన ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్‌ఖాన్)**

ఉప్పల్, డిసెంబర్ 24(నవతరం): మైనారిటీ అభివృద్ధి ఏ ద్యేయంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు తెలం గాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఇమి త్యాజ్ ఇషాక్. వివరాలోకి వెళ్తే ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమం కోసం పెద్ద పీట వేస్తూ యాభై కోట్ల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని నిశ్చయించిది. ఐదు వేల ముస్లిం మైనారిటీ కుటుంబాలు వీటి ద్వారా లబ్ది చెందుతారు. అయితే మరి కొంత మంది కుటుంబాలకు లబ్ది చేకూరాలని సదుఉద్దేశం తో శుక్రవారం జరిగిన రివ్యూ మీటింగ్లో అదనంగా మరో 70 కోట్లు కేటా యించాలని కోరారు. దీనితో అదనంగా 7 వేల కుటుంబాలు లబ్ది చెందుతారని తెలిపారు. ఈ మీటింగ్ లో మంత్రులు కొప్పుల ఈశ్వర్, హోమ్ శాఖ మాత్యులు మహమ్మద్ అలీ పాల్గొన్నారు. చైర్మన్ అభ్యర్ధన మేరకు అదనంగా కేటాయించారు. ఈ సందర్బంగా చైర్మన్ ఇషాక్ మాట్లాడుతూ పేదల, మైనారిటీ అభివృద్దె ద్యేయంగా మా బి ఆర్ ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్బంగా అదనంగా బడ్జెట్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు హరీష్ రావ్, కొప్పుల ఈశ్వర్,మహమూద్ అలీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మైనారిటీ యూత్ అధ్యక్షుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్ ), బద్రుద్దీన్ ( బి ఆర్ ఎస్ నాయకులు ) మొహమ్మద్ ఇర్ఫాన్ (కో ఆప్షన్ సభ్యులు ), పాషా, జానీ, నయీమ్, ఫకుర్, జహీద్, అజామ్, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రపతిని కలవడానికి అనుమతి ఇవ్వాలని వినతి

భద్రాచలం, డిసెంబర్ 24(నవతరం): భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారిని దర్శించుకోవడానికి ఈనెల 28న విచ్చే యుచున్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కలిసి భద్రాచలం నియోజక వర్గంలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్లాడానికి అనుమతి ఇవ్వవలసిందిగా ఆదివాసి సంఘాల నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ అనుదీప్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇట్టి విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఆదివాసి సంఘాల నాయకులు తెలిపారు. కలెక్టరును కలిసిన వారిలో న్యాయవాది రవివర్మ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళా నాయకురాలు కుంజా రమాదేవి, భద్రాచలం మహిళా శక్తి నాయకురాలు కొండ్రు సుధారాణి ఏడబ్ల్యూసీఏ నాయకులు కృష్ణ, నాయకపోడు సంఘం నాయకులు జగ్గా పుల్లయ్య, ఆదివాసి జేఏసీ నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

## నంద్యాల డిఎస్పి, సిఐలపై ఫిర్యాదు




నంద్యాల, డిసెంబర్ 24(నవతరం): దళిత న్యాయవాది అడ్వకేట్ చిన్న లింగమయ్యని కులం పేరుతో దూషించి బూటుకాలుతో కొట్టినటువంటి నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డి సిఐ ప్రభాకర్ రెడ్డి మురళీమోహన్ రావుల పైన ఫిర్యాదు చేస్తూ శనివారం కర్నూల్ రేంజ్ డిఐజిని నవ జ్యోతి హ్యూమన్ రైట్స్ చైర్మన్ పల్ల బాల మదిలేటిఅలియాస్ బాలు కలిశారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ నా పేరు పల్ల బాలమదిలేటి అలియాస్ బాలు చైర్మన్ ఆఫ్ నవ జ్యోతి హ్యూమన్ రైట్స్ ముఖ్యంగా నేను తెలియజేయడమే మనగా అక్రమ వెంచర్ల దారులకు కొమ్ముకాస్తూ బాధిత ప్రజలను పీడిస్తున్న నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డి నంద్యాల టూ టౌన్ సిఐ ప్రభాకర్ రెడ్డి తాలూకా సిఐ మురళీమోహన్రావు సిఐ పైన ఎఫ్ఐఆర్ నమోదు చేసి కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ తో సమగ్ర విచారణ జరిపించి అట్లనే ఆ అక్రమ వెంచర్లకు పాల్పడినటువంటి రాములు శెట్టి పైన వీరు వీరు వేసిన టువంటి అక్రమ వెంచర్ల పై కూడా సమగ్ర విచారణ జరిపించి అక్రమాలకు అడ్డుకట్టగా నిలబడి ప్రజల పక్షాన పోరాడుతున్నటువంటి న్యాయవాది దాసరి. చిన్న లింగమయ్య పైన దాడికి పాల్పడినటువంటి నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డి సిఐ ప్రభాకర్ రెడ్డి తాలూకా సిఐ మురళీమోహన్ మరికొందరి పైన ఎస్సీ ఎస్టీ అండ్ క్రిమినల్ కేసు కూడా నమోదు చేసి సస్పెండ్ చేయవలసిందిగా శనివారం కర్నూల్ రేంజ్ డిఐజికి ఫిర్యాదు చేయడమైనది ఇందుమూలంగా మేము తెలియజేయడమేమనగా ఇప్పటికైనా పోలీసులు స్టేషన్లకు వచ్చినటువంటి ఫిర్యాదుల పైన ఎఫైర్లు నమోదు చేసి బాధిత ప్రజలకు సత్వర న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాము అట్లు కాకుండా భాదిత ప్రజలకు అన్యాయం చేస్తూ ఎవరు అధికారులకు లంచాలు ఇస్తే వారి లంచాలకు కక్కుర్తి పడి బాధితులపైన బాధితులకు సపోర్ట్ చేసే వారి పైన తప్పుడు కేసులు పెట్టి అక్రమా అరెస్టులు చేస్తే వారు ఎంతటి వారైనా వారిని ఉపేక్షించేది లేదు లోయర్ కొట్టే కాదు హైకోర్టులో కూడా కేసులు ఫైల్ చేసి మీరు రాసినటువంటి తప్పుడు రిమాండ్ రిపోర్టులే పోలీసులు రాసినటువంటి రిమాండ్ రిపోర్ట్ లే ఆధారాలు చేసుకొని మీ పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి సస్పెండ్ చేసి రిమాండ్ కి పంపించవలసి వస్తుందని ఈ మీడియా ముఖంగా హెచ్చరిక జారీ చేస్తూ తెలిపారు.

# సిఎం కార్యాలయంలో బిసి అధికారులెంతమంది?

**కెసిఆర్ రైతులకు చేసిందేమి లేదు**

**బహుజన రాజ్యంలో రైతుబంధు కంటే గొప్ప పథకం.**

**బిసిల చర్చ లేకుండానే పార్లమెంట్ సమావేశాలు పూర్తి**

**డిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు: ప్రవీణ్‌కుమార్**



పెద్దపల్లి, డిసెంబర్ 24(నవతరం): తెలంగాణ ముఖ్యమంత్రి రాష్ట్రంలో రైతులకు ఏమి చేయలేదని,మిల్లర్ల దోపిడిని కూడా అదుపు చేయలేకపోయారని,కౌలు రైతులను పట్టించుకోకపోవడంతో అనేకమంది ఆత్మహత్య చేసుకున్నారని మండిపడ్డారు.రైతు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారన్నారు.రాష్ట్రంలో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ దేశంలో కిసాన్ సర్కార్ అని చెప్పడం రైతులను మోసం చేయడానికేనన్నారు.కనీసం రైతులకు ఎస్ఆర్ఎస్పి కాలువ నీరు కూడా ఇవ్వడంలేదని,సుల్తానాబాద్ లో ప్రసాద్ సీడ్స్ వల్ల రైతులు నష్టపోతే ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి ఎవరూ స్పందించలేదని పేర్కొన్నారు. 300 ల రోజుల బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా నేడు 152వ రోజు పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానాబాద్ లో పర్యటించారు. బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్లు,బిసిల కులగణన అంశాల గురించి చర్చించకుండానే పార్లమెంట్ సమావేశాలు పూర్తి చేసి,బిసిలను మోసం చేశారన్నారు. బిసిలను పట్టించుకోని అమిత్ షా,మోడి,సంజయ్ ఏ విధంగా తెలంగాణలో ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా బిసిలను మోసం చేసిందన్నారు. సిఎం ఆఫీసులో ఎంతమంది బిసిలు ఉన్నారని ప్రశ్నించారు.బిసిల రిజర్వేషన్లు పెంచకుండా,బిసిల ఆత్మగౌరవ భవనాల పేరుతో మోసం చేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉపాధిహామీ నిధులను దుర్వినియోగం చేసి,కూలీలకు డబ్బులివ్వకుండా నిరుపయోగమైన వైకుంఠధామాలు నిర్మించిందని మండిపడ్డారు. తెలంగాణలో గత నాలుగేళ్లుగా ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా,ఎన్నికలు రాగానే పోలీసు నియామకాలు చేపట్టి కఠినంగా ఈవెంట్స్ పెట్టి అభ్యర్థులను మోసం చేసిందన్నారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యేలెవరైనా నాలుగు మీటర్లు లాంగ్ జంప్ దూకగలరా అని ప్రశ్నించారు.వెంటనే లాంగ్ జంప్ 3.8 మీటర్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ,ఎస్టీలకు వంద యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇపుడు పేదల ఇళ్లకు కరెంట్ కట్ చేస్తుందని విమర్శించారు. మోత్కూర్ లో ప్రభుత్వ భూమిని కాపాడినందుకు ప్రభుత్వ లెక్చరర్ ను కుట్రపూరితంగా బిఆర్ఎస్ నాయకులు సస్పెండ్ చేయించడాన్ని ఖండించారు.బహుజన్ సమాజ్ పార్టీ ఆన్ లైన్ పోర్టల్ పై బిఎస్పి డాట్ ఇన్ ప్రారంభించి ప్రభుత్వం కంటే వేగంగా ప్రజల సమస్యలపై పోరాడుతుందని తెలిపారు.అందుకే రాబోయే ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటేసి బిఎస్పిని గెలిపించాలని కోరారు.యాత్రలో భాగంగా నేడు, కొదురుపాక, నారాయణపూర్, చిన్న బొంకూర్,రేగడి మద్దికుంట,అల్లిపూర్,తొగర్రాయి,సుద్దాల గ్రామాల్లో పర్యటించారు. నారాయణపూర్,రేగడిమద్దికుంట గ్రామాల్లో యువతను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హనుమయ్య,నియోజకవర్గ ఇంచార్జి దాసరి.ఉష, జిల్లా ఇంచార్జి శేఖర్,జిల్లా అధ్యక్షులు గొట్టె రాజు,నియోజకవర్గ అధ్యక్షులు దుర్గయ్య, మహిళా నాయకురాలు స్వప్న గౌడ్,శారద,సవిత,మండల నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మున్నూరు కాపు సంఘం సభ్యులు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24(నవతరం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మరియూ ప్రగతి నగర్ చెందిన మున్నూరు కాపు సంఘం సభ్యులు శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని మున్నూరు కాపు యూత్ అద్యక్షులు పుప్పాల భాస్కర్ తో కలిసి తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంక్షేమ భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయింపు మరియు భవన నిర్మాణం కొరకు కృషి చేయాలని ఎమ్మెల్యే ని కోరారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే అవసరమైన చర్యలు చేపట్టి భవనం నిర్మించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పర్మేశ్వార్, కుమార్ భూపతి, అమరేందర్ , రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రపతి ముర్ముకు స్వాగత ఏర్పాట్లు

### దండార్ నృత్యంతో స్వాగతించినున్న గిరినులు

హైదరాబార్,డిసెంబర్24: ఈ నెల 26న నగరానికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గిరిజనుల్లోని కోలాం తెగ తమ 'దండార్' నృత్యంతో స్వాగతం పలకనుంది. 27న రాష్ట్రపతి నిలయమైన బొల్లారంలో స్వాగత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు పది మందితో కూడిన బృందాన్ని గిరిజన సంక్షేమ శాఖ సిద్ధం చేసింది. అనంతరం కొంత మంది గిరిజనులతో రాష్ట్రపతి ముఖాముఖి భేటీ కానున్నారు. 28న రామప్ప, భద్రాచలం ప్రాంతాల పర్యటనల సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని గిరిజనులతోనూ రాష్ట్రపతి ముచ్చటించనున్నారు. రాష్ట్రానికి వస్తున్న రాష్ట్రపతికి స్వాగతం పలుకుతూ గిరిజన తెగల నృత్యాన్ని ప్రదర్శించడం ఇదే మొదటిసారి. గిరిజనులతోనూ రాష్ట్రపతి భేటీ కావడం ఇదే మొదటిసారి. అయితే గిరిజనులతో భేటీ సమాచారం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## కత్తితో దాడిలో మహిళ మృతి

సంగారెడ్డి,డిసెంబర్24: అమీన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీవాణినగర్‌లో దా రుణం జరిగింది. భార్య, కుమారుడు, వదినపై శ్రీనివాస్ అనే వ్యక్తి కత్తితో దాడి చేశా డు. ఈ దాడిలో వదిన సుజాత అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. భార్య సునీత, కుమారుడు సాయికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న సునీత, సాయిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శ్రీనివాస్ కత్తితో దాడి చేయడానికి, కుటుంబ తగాదాలే కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట,డిసెంబర్24: ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు మంత్రి హరీశ రావు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ? ప్రేమ భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. ఆనందో త్సహాలతో ఈ పర్వదినాన్ని వేడుకగా జరుపుకోవాలన్నారు. పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం కానుకగా బట్టలు పంపిణీ చేసిందని తెలిపారు.

## బల్దియా బడ్జెట్‌కు ఏకపక్ష ఆమోదం

### చర్చ లేకుండానే ఆమోదించిన మేయర్.. సమావేశం వాయిదాపై మండిపడ్డ బిజెపి

హైదరాబాద్,డిసెంబర్24 : బడ్జెట్ పై ఎలాంటి చర్చ లేకుండానే జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ముగిసింది. అనంతరం సమావేశాన్ని మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ వాయిదా వేశారు. బడ్జెట్ ఆమోదం అయిపోయిందని..స్టాండింగ్ కమిటీ ఆమోదం కూడా పొందిందని చెప్పారు. అంతకముందు విపక్ష సభ్యులు పోడియం దగ్గరికి నిరసన తెలపడంపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బల్దియాలో ఏ ఒక్క సమస్య పరిష్కారం కావడం లేదని బీజేపీ కార్పొరేటర్లు ఆరోపించారు. కాంట్రాక్టర్ల కాళ్లు మొక్కినా పనులు కావడం లేదన్నారు. సభ ప్రారంభమైన వెంటనే బీజేపీ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. సిటీలోని సమస్యలపై నిలదీశారు. మేయర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాంట్రాక్టర్ల కాళ్లు మొక్కినా పనులు కావడం లేదని బీజేపీ కార్పొరేటర్లు ఆరోపించారు. మేయర్ పోడియాన్ని చుట్టుముట్టి నిరసన తెలిపారు. టేబుల్స్ ఎక్కి నిరసన తెలిపారు. దీంతో మేయర్ బెంచీలు దిగాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సభ్యులను బయటకు పంపాలని మార్షల్స్ ను ఆదేశించారు. చర్చా సమయం వృథా చేయకుండా అందరూ సంయమనం పాటించాలని మేయర్ విజయలక్ష్మీ కోరారు. చర్చలు జరగాలి అనుకుంటే సహకరించా లన్నారు. మేయర్ పోడియం దగ్గరకు రావడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్పొరేటర్ల కు ఎలాంటి సమస్యలు దొరకడం లేదు కాబట్టి ముందస్తు ప్లాన్‌తో వచ్చారని ఆమె ఆరోపించారు. తాము ఎజెండాను అందరూ కార్పొరేటర్లకు ముందుగానే పంపించామని.. అప్పుడు మాట్లాడాల్సి ఉండేదని చెప్పారు. ఇప్పుడు బడ్జెట్ ఆమోదం పొందిందని తెలిపారు. రూ.6,224 కోట్ల బ్జడెట్‌కు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపిందని మేయర్ విజయలక్ష్మీ చెప్పారు.

WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు :9100357326
navataramtelugudaily@gmail.com

# ఫోర్జరీ సంతకాలతో అమాయకులకు అన్యాయం

**కేసులు కోర్ట్ ఆర్డర్లతో బెదిరింపులు**

**ఎకరం భూమికోసం ఎన్నెన్నో మాయలు**

**దొంగ డాక్యుమెంట్లు సృష్టించి సొంతం చేసుకోవాలని ప్రయత్నం**

**మొబైల్ కోర్టును కూడా పక్కదారి**





ములకలపల్లి, డిసెంబర్ 24 (నవతరం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంములకలపల్లి మండలం రాజాపురం గ్రామంలో ఎకరం భూమి వివాదంలో తుపాకీ చూపించి బెదిరించిన విషయంలో కొత్త కోణాలు వెలుగు చూస్తున్నాయి. అనాధాశ్రమం ముసుగులో ఎకరం భూమిని కాజేయాలని సాటి గిరిజనులను నమ్మించి మోసం చేసిన సదరు వ్యక్తి దొంగ దస్తావేజులు చూపించి గ్రామస్థులను మాత్రమే కాక రెవెన్యూ అధికారులను, మొబైల్ కోర్టును కూడా పక్కదారి పట్టించాడు. ఊకే రాజేంద్రప్రసాద్ పేరున రెవెన్యూ రికార్డులలో నమోదైన ఎకరం పట్టా భూమిని అనాధాశ్రం పేరిట కొన్నట్లుగా నిర్వాహకుడు మడివి వెంకటేశ్వర్లు అలియాస్ ఎలీషా దొంగ డాక్యుమెంట్లు సృష్టించి ఆ భూమిని కొన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నాడు. 2006 ఆగష్టు నెల 22వ తారీఖున పదమూడు వేల రూపాయలకు ఎకరం భూమిని కొన్నట్లుగా యజమానికి తెలియకుండానే పది రూపాయల బాండ్ పేపర్ సృష్టించాడు. యజమాని సంతకాలు, సాక్షి సంతకాలు అన్ని ఫోర్జరీ చేసినవే. అంతేకాకుండా మడివి నాగేశ్వరరావు, మడివి వెంకటేశ్వర్లు పేరున కొన్నట్లుగా వ్రాయించిన ఈ కాగితంలో సాక్షి సంతకాలు చేసింది కూడా వీరిద్దరే. మరో సాక్షి అయిన గడ్డం అంద్రయ్య అనే వ్యక్తి ఈ భూమి గురించి తనకేమీ తెలియదని, ఆ సంతకం తనది కాదని చెప్తున్నాడు. ఆతరువాత 2016 మే నెల 23వ తారీఖుతో అదే పదమూడు వేల రూపాయలకు దొంగ సంతకాలతో యాభై రూపాయల బాండ్ పేపర్ సృష్టించాడు. పదేళ్ల గడిచినా భూమి విలువ పదమూడు వేల రూపాయలే ఉండడం విచిత్రం. అంతకంటే విచిత్రమైన విషయం ఏమిటంటే మరో మూడు నెలలు తరువాత అంటే 2016 ఆగష్టు 17వ తారీఖున అదే భూమిని కొన్నట్లుగా ఇరవై రూపాయల బాండ్ పేపర్ బయటకు వచ్చింది. కానీ ఈసారి భూమి రేటు కొంచెం పెంచి పాతిక వేల రూపాయలు చేశాడు. రాజాపురంలో భూమి కొన్నప్పుడు స్థానికులను సాక్షులుగా పిలవడం సర్వ సాధారణం. కానీ ఈ మూడు కాగితాల్లో సంతకాలు చేసినవాళ్లు స్థానికులే కాదు. పైగా సర్వే నంబరు 618/2 లో ఉన్న ఎకరం భూమికి ఒకవైపు మెయిన్ రోడ్డు ఉండగా మిగతా మూడువైపులా ఉన్న భూమి యాజమానుల సంతకాలు ఎక్కడా లేవు. కోయ ఇవాంజెలికల్ సోషల్ సర్వీస్ సొసైటి పేరున అనాధాశ్రమం ముసుగులో దాదాపు రెండు దశాబ్దాలుగా సాటి గిరిజనులనే మోసం చేస్తున్నాడు. దాతలు ఇచ్చే విరాళాలతో ఖరీదైన కార్లలో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. దొంగ సంతకాలు, కొట్టివేతలతో ఒకే వ్యక్తి దగ్గర నుండి మూడుసార్లు భూమి కొన్నట్లుగా ఉన్న కాగితాలు చూసినప్పుడు అది ఎంతటి మోసమో ఎవ్వరికైనా అర్థమవుతుంది. కానీ రెవెన్యూ అధికారులకు ఇంకా ఈ విషయం అర్థమైనట్లు లేదు. ఇంకోవైపు భూమి యజమాని అయిన ఊకే రాజేంద్రప్రసాద్ మరియు మరో తొమ్మిదిమంది పై కేసు నమోదు చేశారు ములకలపల్లి పోలీసులు. మొబైల్ కోర్టు న్యాయమూర్తి ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసింది కూడా ఇదే దొంగ దస్తావేజుల ఆధారంగా. కోయ ఇవాంజెలికల్ సోషల్ సర్వీస్ సొసైటి పేరుతో ఇప్పటి వరకు అనాధాశ్రమం నడిపించి కొత్తగా లవింగ్ హార్ట్స్ సోషల్ సర్వీస్ పేరుతో అనాధాశ్రమం ఉన్న భవనంలోనే ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రైవేట్ పాఠశాలను ప్రారంభానికి కేవలం నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ చూపించి గ్రామస్థులను మోసం చేస్తున్నాడు. దీనికోసం జిల్లా స్థాయి నాయకుల నుండి ఫోన్లు చేయించి అధికారులను బెదిరింపులకు గురి చేసినట్లు స్థానికులు మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికే బాధితులు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆయన ఈ విషయంలో ప్రత్యేకంగా దృష్టి పెడితే అమాయక గిరిజనులకు న్యాయం జరిగే అవకాశం ఉంది..

**గడ్డం అంద్రయ్య, పాస్టర్ చంద్ర కుంట గ్రామం**



రాజాపురంలో ని సర్వే నంబరు 618/2 లోని ఎకరం భూమి ఊకే రాజేంద్రప్రసాద్ కు చెందినదే. దాన్ని అమ్మినట్లుగా నాకు ఎప్పుడూ చెప్పలేదు. మడివి వెంకటేశ్వర్లు ఆ ఎకరం భూమిని కొనలేదు.అలాగే వారు చూపించే కాగితంలోని సాక్షి సంతకం నేను పెట్టలేదు. మిగతా వారి సంతకాలు కూడా ఫోర్జరీ చేసినవే. అసలు ఈ భూమికి సంబంధించి క్రయ విక్రయాలు జరిగినట్లు మాకెవ్వరికి తెలియదు. అనాథలకు సేవ చేస్తాననే నెపంతో ఎకరం భూమిని కాజేయాలని చూస్తున్నారు. ఉన్నతాధికారులు దీనిపై విచారణ చేస్తే నిజా నిజాలు బయటకు వస్తాయి